గుంటూరు వార్త



## యువతకు ఆదర్శం వైఎస్సార్ జీవితం: వీసి రాజశేఖర్



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు2, ప్రభాతవార్త: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి జీవితం నేటియువతకు ఆదర్శంగా నిలుస్తుందని ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. శుక్రవారం వర్సిటీలో విద్యార్థి, ఉద్యోగ సంఘాలు సంయుక్తంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీసి రాజశేఖర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి జీవితం ఒక ఆదర్శంతంగా నిలుస్తుందన్నారు. విద్యార్థిగా, విద్యార్థి నాయకునిగా, వైద్యునిగా, రాజకీయ నాయకునిగా, ముఖ్యమంత్రిగా ఎదిగిన తీరును వివరించారు. ఆయనలో ఉన్న పట్టుదల ఆయన్ను విజయాలవైపుకు నడిపించాయన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా పేదలకోసం పరితపించిన గొప్ప మానవతావాధిగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో నక్సలైట్ సమస్యను శాంతి చర్చలతో, సంప్రదింపులు జరిపి వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చారన్నారు. దాంతో రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొల్పారని వివరించారు. అనంతరం రెక్టార్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బండి కరుణ, పాలకమండలి సభ్యులు, డీన్‌లు, విభాగాధిపతులు, అతిథి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి తన స్వహస్తాలతో గీచిన రాజశేఖర్ రెడ్డి ఇత్రపటాన్ని లామినేషన్‌తో వీసి రాజశేఖర్‌కు గిఫ్ట్‌గా అందించారు. ముందుగా వర్సిటీలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలతో నివాళి అర్పించారు.

## పేదల పెన్నిధి వైఎస్సార్: సుచరిత



గుంటూరు రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్తః దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పెన్నిధి అని జిల్లా వైకాపా అధ్యక్షులు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత కొనియాడారు. గుంటూరు నగర శివారు 48వ డివిజన్ పరిధి రెడ్డిపాలెంలో శుక్రవారం వైఎస్‌ఆర్ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ తనుబుద్ది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సుచరిత ముఖ్యఅతిధిగా విచ్చేశారు. అనంతరం వైఎస్‌ఆర్ విగ్రహానికి ఆమెతో పాటుగా పలువురు పూల మాలలువేసి నివాళిఅర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు స్మితాపద్మజ, సాంబిరెడ్డి, ఆర్‌అండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరి, వైకాపా నాయకులు జల్లేపల్లి వేణుబాబు, అజయ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజు, దాది శివబాబు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## సహకార రంగానికి ఊపిరిపోసిన వైఎస్

### - జిడిసిసి బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము



గుంటూరు రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్తః దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సహకార రంగానికి ఊపిరిపోశారని, ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని జిడిసిసి బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాం జనేయులు (లాలుపురం రాము) కొనియాడారు. గుంటూరు నగరంలోని బ్రాడీపేట బా ్యంకు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం వైఎస్‌ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ సహకార రంగం నష్టాల్లో ఉన్న సమయంలో అపరిష్కృతంగా ఉన్న వైద్యనాథన్ ప్యాకేజీ అమలుకు కేంద్రంతో మాట్లాడి దేశమంతా ప్యాకేజీ అమలుపరచి సహకార రంగానికి పునరుజ్జీవనం కలుగజేశారన్నారు. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కువ డిసిసిబిలు సెక్షన్ 11లోకి వెళ్లడం వల్ల రీఫైనాన్స్ రాక, ఉద్యోగస్తులకు జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఆయన రాష్ట్ర ప్రభుత్వం నుంచి తక్షణ సాయంగా రూ.200ల కోట్లు షేర్ క్యాపిటల్ సమకూర్చిబ్యాంకులకు ఆర్థిక భరోసా కల్పించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో కృష్ణవేణి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## 'అభివృద్ధి పనుల పర్యవేక్షణ బాధ్యత ఎమినిటిస్ సెక్రటరీలదే'

గుంటూరు నగరపాలక సంస్థ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : నగరంలో అభివృద్ధి పనులను ఎమినిటి కార్యదర్శులు తమ సచివాలయ పరిధిలో పూర్తి భాద్యతతో పర్యవేక్షణ చేయాలని, పనుల్లో ఎటువంటి లోపాలు జరిగినా తదుపరి చర్యలకు ఆయా ఎమినిటి కార్యదర్శులే బాధ్యత వహించాల్సివస్తుందని నగర కమీషనర్ కీర్తి చేకూరి స్పష్టంచేశారు. శుక్రవారం కమీషనర్ తమ పర్యటనలో భాగంగా ఏటి అగ్రహారం, అంకిరెడ్డి పాలెంలోని పలు ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సిసిరోడ్లు, డ్రైయిన్ పనుల నాణ్యతను తనిఖీచేసి అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. కమీషనర్ ఏటి అగ్రహారం, అంకిరెడ్డిపాలెంలో నిర్మించిన వెట్ మిక్స్ రోడ్డు, డ్రైయిన్ కొలతలను ఎం.బుక్ ప్రకారం ఉంది లేనిది పరిశీలించి, ఎమినిటి కార్యదర్శులతో మాట్లాడుతూ పనుల నాణ్యతా ప్రమాణాలను పక్కా పాటించేలా చూడాలని, పరిశీలనలో ప్రతి అంశాన్ని ఎం.బుక్‌లో రికార్డు చేయాలని, అన్ని దశల్లో జరిగే పనులను ఫోటోలతో ఫైల్ మెయింటెన్ చేయాలన్నారు. సచివాలయాల వారిగా పనులను ఏమినిటి సెక్రటరీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇంజనీరింగ్ అధికారులకు పనుల పురోగతిపై వివరములు అందించాలన్నారు. అనంతరం సచివాలయ కార్యదర్శులతో కమీషనర్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రతి నిర్మాణం నగరపాలక సంస్థ అనుమతి తీసుకున్న ప్లాన్ ప్రకారమే ఉండాలని, అనధికార నిర్మాణాలు, లేఅవుట్స్, ఉంటే ప్లానింగ్ కార్యదర్శిపై చర్యలు ఉంటాయన్నారు. ట్రేడ్ లైసెన్స్ ఇంటింటి చెత్త కలెక్షన్ పక్కాగా జరగాలని శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ పివికే భాస్కర్, ఈఈ కొండా రెడ్డి, డిఈఈలు శివకుమార్, కళ్యాణరావు, కార్పొరేటర్ పద్మావతి, ఏఈలు శానిటరీ ఇన్‌స్పెక్టర్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పెదగొట్టిపాడు బాధితులకు న్యాయం జరగాలి

గుంటూరు విద్య, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : పెదగొట్టిపాడు దళితవాడపై దాడులు చేసి సాంఘీక బహిష్కరణకు గురిచేసిన అగ్రవర్ణాల వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐడియల్ దళిత్ ఉమెన్ అసోసియేషన్ (ఇద్వా) అధ్యక్షురాలు బేతపూడి భారతి డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పెదగొట్టిపాడు గ్రామ సాంఘీక బహిష్కరణ బాధితుల నూతన కమిటీ నాయకులు బెజ్జం అన్నపూర్ణమ్మ, కె శ్రావణీ, డి.నిర్మల మాట్లాడుతూ బాధితులమైన తమకు అండగా న్యాయపోరాటానికి సిద్ధమవుతున్న ఇద్వా వ్యవస్థాపకులు డాక్టర్ గోళ్ళమూడి రాజాసుందరబాబుపై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. నిందితులతో కుమ్ముక్కై స్థానిక దళిత నేతలుపలు అడ్డంకులు కల్పిస్తూ తమకు అండగా నిలిచిన వారిపై అధికారులకు ఫిర్యాదులు చేయడం కేసును నీరు కార్చేందుకే అనా న్నరు. అలాగే అబద్దాలతో కూడిన వినతిపత్రాలు అందిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాలుగా తాము న్యాయపోరాటం చేస్తున్నామన్నారు. అత్యాచార కేసును నీరుగార్చే విషయంపై సిఐడి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార క్రమంలో డి.నిర్మల, బి.జ్ఞానమ్మ, పి.వనజ, కె.మార్తమ్మ, ఎం.స్వాతి , పి.ప్రభావతి, బి.శౌరమ్మ, కంతేటి ధనలక్ష్మి, కాగిత కోటిరత్నం పాల్గొన్నారు.



## రేపు అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : ప్రతి ఆదివారం అవగాహన సంస్థ క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈవారం ఉచిత కంటివైద్య శిబిరం, నేత్ర సమస్యలపై అవగాహన సభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 4వ తేది ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే ఉచిత నేత్ర వైద్యశిబిరంలో నేత్ర వైద్యనిపుణురాలు డాక్టర్ బయ్యా శ్వేతా పాల్గొని షుగర్, బిపి సమస్యల వల్ల పెరుగుతున్న కంటి సమస్యలు, ఇతర ఇబ్బందులు, తగు వైద్యం గురించి వివరంగా తెలియజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## యార్డుకు 21వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 21,873 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 21,936 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 2,086 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.8,000నుంచి 25,000వరకు, ఐదవ నంబర్ రకం రూ.10,400నుంచి 26,000 వరకు, 273 నంబర్ రకం రూ.11,000 నుంచి రూ.19,500 వరకు, 341 నంబర్ రకం రూ.16,000 నుంచి 26,500 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.23,000వరకు, బాడిగి రూ.12,000 నుంచి 27,000వరకు, తాలురకం రూ.4,000 నుంచి రూ.12,500 వరకు ధరపలికింది.

# తెదేపా అధికారంతోనే రాష్ట్ర పునర్నిర్మాణం

### తెదేపా రాష్ట్ర కమిటీ సమావేశంలో చంద్రబాబు



మంగళగిరిలో పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర పార్టీ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు, హాజరైన నారా లోకేష్, వివిధ జిల్లాల ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు

వివరాలు మెయిన్‌లో

## వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి

తుళ్లూరు సెప్టెంబరు 2, ప్రభాతవార్తః పేదల గుండె చప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ మంత్రి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్ అన్నారు. శుక్రవారం తుళ్లూరు మండల కేంద్రంలో జరిగిన వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో డొక్కా మాణిక్య వర ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత పెదపరిమి మీదుగా తుళ్లూరుకు భారీ బైక్ ర్యాలీతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు



ఘన స్వాగతం పలికారు. తులసీ థియేటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తుళ్లూరులోని హెచ్ఎస్సార్ కళ్యాణ మండపంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ డొక్కా సారథ్యంలో వైఎస్సార్ సీపీ విజయకేతనం ఎగురవేయనుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలు, కార్యకర్తలు సమస్యలు తెలిసిన వ్యక్తి డొక్కా అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంటే గుర్చొచ్చే పేరు డొక్కా అన్నారు. ఇకపై కార్యకర్తలు, ప్రజలు నిశ్చింతగా ఉండొచ్చని.. వారి సమస్యలను పరిష్కరించే బాధ్యతను డొక్కా తీసుకుంటారన్నారు.

**సీఎంగా వైఎస్ జగన్ గెలుపే ధ్యేయంగా పని చేస్తాం**

అనంతరం ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీదేవి నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పార్టీలో ఎటువంటి గ్రూపులు లేవని.. ఉన్నది ఒక్కటే గ్రూప్.. అది వైఎస్ జగన్ గ్రూప్ అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తనకు విస్తృతమైన పరిచయాలు ఉన్నాయని.. అందరిని కలుపుకుని ముందుకెళుతూ 2024లో సీఎంగా వైఎస్ జగన్ గెలుపే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. రాజధానిలో అసైన్డ్ రైతులు ఎటువంటి ఆందోళన చెందొద్దన్నారు. అసైన్డ్ రైతుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని డొక్కా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తుమ్మూరు రమణారెడ్డి, శృంగారపాటి సందీప్, భోగినేని అప్పారావు, సలివేంద్ర సురేష్, మాదల మహేంద్ర, కాకర్ల నాగేశ్వరరావు, పువ్వాడ సురేష్, నాయుడు నాగేశ్వరరావు, కొప్పుల శేషగిరిరావు, పులి జీవన్, వెంగళరెడ్డి, ఆరేపల్లి జోజి, నేలపాటి నాగేంద్రం, అన్నూరి జక్రయ్య, నియోజకవర్గ ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్‌లు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి: ఎస్పీ

గుంటూరు రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్తః విద్యార్థులకు చదువుతో పాటుగా క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్ కోరారు. గుంటూరు నగర శివారు నల్లపాడు లయోలా పాఠశాల్లో గత రెండు రోజులుగా జరుగుతున్న ఐసీఎస్ఈ, ఐఎస్‌సీ పాఠశాలల వాలీబాల్



పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకలకు ఎస్పీ ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయోలాలో క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు గెలుపుఓటములను ప్రక్కన పెట్టి తమలోని ప్రతిభను వెలికి తీయడానికి కృషిచేయాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ సుపీరియర్ ఫాదర్ పి.ఆంటోని మాట్లాడుతూ క్రీడలపై యువత దృష్టిసారించాలని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ఫాదర్ పి.సురేష్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులను తాము అన్నిరకాల సౌకర్యాలు కల్పించినట్లు సూచించారు. అండర్ 14 విభాగంలో నల్లపాడు లయోలా ప్రధమ స్థానాన్ని కైవసం చేసుకోగా, సెయింట్ జోసఫ్(కింగ్ కోటి) ద్వితీయ, సెయింట్ ఆన్స్(విజయవాడ) తృతీయస్థానాన్ని కైవసం చేసుకున్నాయి. అండర్ 17 విభాగంలో ఎస్‌డీప స్కూల్(నూజివీడు) ప్రథమ, నల్లపాడు లయోలా పబ్లిక్ స్కూల్ ద్వితీయ, సెయింట్ ఆన్స్(పెట్ బషీరాబాద్) తృతీయస్థానాన్ని గెలుచుకున్నాయి. అండర్ 19 విభాగంలో ఎస్‌డీప స్కూల్ (నూజివీడు) ప్రథమ, ఫ్యూచర్ కిడ్స్(రాజమండ్రి) ద్వితీయ, అభ్యాస్ రెసిడెన్సియల్ స్కూల్(హైదరాబాద్) తృతీయ స్థానాన్ని పొందాయి. విజేతలకు గుంటూరు జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్ బహుమతులను ప్రధానం చేశారు.

## ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు



గుంటూరు అర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : సేవే పరమావధిగా, ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటు పడుతున్న జనసేన అధినేత పవన్‌కలా ్యణ్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని జనసేన రాష్ట్ర కార్యదర్శి వడ్రాణమ్ మార్కండేయ బాబు పేర్కొన్నారు. శుక్రవారం జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు గుంటూరు నగరంలో ఆ పార్టీ నగర అధ్యక్షుడు నేరెళ్ళ సురేష్ ఆద్వర్యంలో పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. స్థానిక పెదపలకలూరులో ఏర్పాటుచేసిన శిబిరంలో జనసైనికులు రక్తదానం చేశారు. అలాగే వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అధికారమున్నా లేకున్నా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక పార్టీ జనసేన మాత్రమే అన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాన్ని ఆదుకునేందుకు పవన్ కణ్యాళ్ తన సంపాదనలో రూ.30కోట్లు రైతు కుటుంబాలకు వితరణ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, రానున్న ఎన్నికల్లో జనసేన విజయం ఖాయమని స్పష్టం చేశారు. జనసేన నేతలు ఉప్పు వెంకటరత్తయ్య, కొండూరు కిషోర్, చింతా రేణుకా రాజు, ఆనంద్‌సాగర్, కటకంశెట్టి విజయలక్ష్మి, యడ్ల నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జ్వరాల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

గుంటూరు అర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : సమాజం పట్ల తమవంతు బాద్యతగా సేవా కార్యక్రమాల్లో జనసైనికులు ఎల్లప్పుడూ ముందుంటారని జేఎస్పీ రాయల్ సోల్జర్స్ అధ్యక్షుడు అన్నదాసు వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం జనసేన అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక అమరావతిరోడ్డులోని జ్వరాల ఆస్పత్రి రోగులకు జెఎస్సీ రాయల్ సోల్జర్స్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. రెడ్డిపాలెంలోని మానవతా సేవా సమితి వృద్ధుల ఆశ్రమంలో భోజన ఏర్పాట్లు చేశారు. సుబ్బారావు మాట్లాడుతూ ఆత్యహత్యలు చేసుకున్న కౌలు రైతుల్ని ఆదుకునేందుకు జనసేనాని రూ.30కోట్లు తన కష్టార్జితాన్ని రైతు కుటుంబాల సంక్షేమానికి వితరణ చేశారన్నారు. అవినీతితో కంపుకొడుతున్న నేటి రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన జనసేనతోనే సాధ్యమన్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు కేక్ కట్ చేసి ఉత్సాహంతో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు సూరిశెట్టి ఉపేంద్ర, పుల్లంశెట్టి ఉదయ్, తోట కార్తిక్, బండారు రవీంద్రకుమార్, గంధం సురేష్, జనసైనికులు మెండు హరి, మిద్దె నాగరాజు, పసుపులేటి గోపి, పసుపులేటి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



ప్రభాత వార్త

స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాచర్ల, మాచర్ల మునిసిపాలిటీ, పిడుగురాళ్ల టౌన్, పిడుగురాళ్ల రూరల్, సత్తెనపల్లి, సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి రూరల్, పత్తిపాడు, పత్తిపాడు టౌన్, పెదకూరపాడు

దుగ్గిరాల, నిజాంపట్నం, మేడికొండూరు, చేబ్రోలు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

'వార్త' యూనిట్ కార్యాలయము

NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు

ఫోన్: 98481 71767

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**రేపల్లె, సెప్టెంబర్2, ప్రభాతవార్త:**అర్హత ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి కుల మతాల కతీతంగా పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ అన్నారు. మండల పరిదిలోని మురళీ పంచాయితిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ



గడప గడపకు కార్యక్రమంలో ప్రభుత్వ పదకాలను వివరిస్తున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పదకాలు అందనవాలేవా అని అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వ పదకాలు లక్షనుంచి 5లక్షల వరకు చెరువైనట్లు అయన తెలియజేసారు. ప్రతిపక్ష పార్టీలు టిడిపి జనసేన పార్టీలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక ప్రజలనుతప్పుదోవపట్టించెందుకు నానా తంటాలు పడుతున్నారన్నారు. అయినప్పటికి ప్రజలు వారి మాటలను నమ్మే పరిస్థితులో లేరని రానున్న ఎన్నికల్లో ప్రజలు జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలిచెందుకు సిద ంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ సోము, వైఎస్ఆర్సీపి నాయకులు బోర్రా శ్రీనివాసరావు, రవితేజ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎరువులను అధికర ధరకలు విక్రయిస్తే కఠిన చర్యలు

**కర్లపాలెం, సెప్టెంబర్2, ప్రభాతవార్త:**ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజ్ హెచ్చరించారు. మండల పరిది లోని కర్లపాలెం లో పలు ఎరువుల దుకాణాలకు శుక్రవారం ఆయన వ్యవసాయాధికారులలో కలిసి అకస్మిక తనీఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఎరువులు తీసుకున్న రైతులకు తప్పని సరిగా బిల్లులను అందించాలన్నారు. తనీఖీలలో భాగంగా రూ. 22.73



లక్షల విలు గల ఏరువులను అనుమతి ఫారంలు లేని కారణంగా నిలుపుదల చేశారు. ఈ తనీఖిలో మండల వ్యవసాయాదికారి సుమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలు,గర్భవతులు క్రమం తప్పకుండా ఫౌష్టికాహారాన్ని తీసుకోవాలి

## - ముత్తాయపాలెంలో ఫౌష్టికాహార మాసోత్సవ ర్యాలీ

**బాపట్ల, సెప్టెంబర్2, ప్రభాతవార్త:**ప్రభుత ్వం అందించే ఫౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భవతులు క్రమం తప్పకుండా తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్ బి.జ్యోతి తెలిపారు.. మండల పరిదిలోని ముత్తాయపాలెం అంగన్‌వాడీ కేంద్రం అధ్వర్యంలో శుక్రవారం ఫౌష్టికాహార మాసోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ బి.జ్యోతి



ముత్తాయపాలెంలో ఫౌష్టికాహార మాసోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బి.జ్యోతి

మాట్లాడుతూ ఫౌష్టికాహార లోపం వలన అనేక ఆరోగ ్య సమస్యలు తెలత్తుతాయన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్యం పదిలంగా ఉండటంతో పాటు వ్యాది నిరోధక శక్తి కూడా పెరుగుతుందన్నారు. ప్రతి తల్లి బిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వాలన్నారు. దీని ద్వారా బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎడాదిలోపు బిడ్డకు ఫౌష్టికాహారాన్ని అందించాలన్నారు. రక్తహీతన రాకుండా గర్భిణీలు, బాలింతలు తప్పకుండా ఫౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. సోషల్ అండ్ బిహేవియర్ చేంజ్ కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ ఆరోగ్య, ఆహార అలవాట్లు గురించి, ఫౌష్టికాహారం గురించి వివరించారు. అనంతరం చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అనిత, ఎన్ఎం బి, రూతు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అశా వర్కర్లు, ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన వైఎస్సార్‌దే

**పొన్నూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని ఒంటిచేత్తో చూపించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం ప్రసాదరావు అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జరిగిన వర్ధంతి వేడుకల్లో వడ్రాణం మాట్లాడారు. రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత వైఎస్సా ర్‌కే దక్కుతుందన్నారు.



వైఎస్సా ర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు వ్యవసాయం దండుగ అంటే కాదు వ్యవసాయం పండుగ అని చేసి చూపించిన ఘనత వైఎస్సా ర్‌కే చెల్లుతుందన్నారు. రైతుల కోసం ఉచిత విద్యుత్ అందజేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారన్నారు. రైతులకు రుణమాఫీని చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిన నాయకుడిగా ఎదిగారన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు రుణమాఫీ అని హామీ ఇచ్చాయే తప్పా అమలులో చేతులెత్తేశాయన్నారు. వైఎస్సా ర్ యుగం స్వర్ణయుగమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైఎస్సా ర్ తనయుడు జగన్మోహనరెడ్డి సంక్షేమ పాలనను రుచి చూపించారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా జగన్మోహనరెడ్డి పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను తెచ్చి ప్రజల మెప్పు పొందారన్నారు. ఆరు నెలల్లో మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకొన్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. వైఎస్సా ర్ ఆయశ సాధనకు వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి డక్కుమళ్ళ రవి, మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు, పెదకాకాని మండలాధ్యక్షుడు పూర్ణచంద్రరావు, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మురళీకృష్ణ, నాయకులు అన్నవరపు కృష్ణచైతన్య, షేక్ సుల్తాన్, మర్రెడ్డి సురేందర్‌రెడ్డి, ఉప్పలపాడు పక్షుల కేంద్రం ఛైర్మన్ రవి, రమేష్, మహేష్‌పాల్, సంగమేశ్వరరావు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**వినుకొండ, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** మార్కాపురం రోడ్డులోని జాతీయ రహదారిపై ద్విచక్రవాహనదారుడు అదుపు తప్పి రోడ్డు మీద పడిపోగా మార్కాపురం వైపు వెళుతున్న లారీ ఢీ కొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకొంది. మృతుడు కట్టెంపూడి దావీదు నూజెండ్ల మండలం ఉప్పలపాడు నుండి కొత్తగా కొన్న బైక్‌పై పనుల నిమిత్తం వినుకొండకు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# మాట తప్పని మడమ తిప్పని నాయకుడు వైఎస్సార్

## - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**

మాట తప్పని మడమ తిప్పని నాయకుడిగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో, ఐలాండ్ సెంటర్‌లో, నిడుబ్రోలులో వివిధ చోట్ల వైఎస్ రాజశేఖరరెడ్డి



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు

విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాటా ్లడుతూ పేదవాడికి సొంతిల్లు, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పీజు రీఎంబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రవేశపెట్టి చరిత్రలో నిలిచారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలను ప్రవేశపెట్టి అమలు చేసి పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), సైపుల్లా, అంబటి వెంకటేశ్వరరావు, మల్లెల రాజు, మంద్రు అనిత, గేరా సంజీవ్, మోపర్తి కమలమ్మ, ఆకుల వెంకటేశ్వరరావు, డేగల శ్రీరామమూర్తి, యర్రంశెట్టి రామకృష్ణ తదితరులున్నారు.

# ఇంటర్నేషనల్ సిరీస్‌లో విజ్ఞాన్స్‌కు బంగారు పతకం

**పొన్నూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**

చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులు నేపాల్‌లో జరిగిన యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ సిరీస్‌లో బంగారు పతకం సాధించారని వర్సిటీ వీసి పీ.నాగభూషణ్ శుక్రవారం



)బంగారు పతకం సాధించిన జట్టును అభినందిస్తున్న విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తదితరులు

తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. నేపాల్‌లోని పొక్కరలో యూత్ గేమ్స్ కౌన్సిల్-202 కబడ్డీ, పోటీల్లో తమ వర్సిటీ విద్యార్థులు సత్తాచాటి బంగారు పతకాన్ని సాధించారన్నారు. నేపాల్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తమ విద్యార్థులు హోరాహోరీగా తలపడి 30-23పాయింట్లు తేడాతో విజయం పొందారని వెల్లడించారు. ఫైనల్ మ్యాచ్‌లో నాలుగో సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి కమల్‌నాథ్ సంతోష్ 7పాయింట్లుతో సత్తాచాటి గెలుపులో కీలకపాత్ర పోషించాడని పేర్కొన్నారు. బంగారు పతకం సాధించిన కబడ్డీ జట్టు సభ్యులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డిపార్టుమెంట్ డైరెక్టర్లు, కోచ్‌లు, సిబ్బంది అభినందించారు.

# పేదల డాక్టర్ రవీంధ్రనాథ్ ఠాగూర్

**పొన్నూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యాన్ని అందించి వారి హృదయాల్లో చిరస్థాయిన నిలిచిన ఘనత స్వర్గీయ డాక్టర్ రవీంధ్రనాథ్ ఠాగూర్‌కే దక్కుతుందని మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి అన్నారు. స్థానిక రూత్‌రాణి స్వగృహంలో శుక్రవారం రవీం ధ్రనాథ్ ఠాగూర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా



పేదల వైద్యుడు డాక్టర్ రవీంధ్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు, బంధువులు, ఆప్తులు తదితరులు

రూత్‌రాణి మాట్లాడుతూ రవీంధ్రనాథ్ ఠాగూర్ మరణం తమకు తీరని లోటును మిగిల్చిందన్నారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం ప్రసాదరావు మాట్లాడుతూ రవీంధ్రనాథ్ ఠాగూర్‌కు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నా, ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నా అమితమైన ప్రేమాభిమానమన్నారు. రవీంధ్రనాథ్ ఠాగూర్ వైద్యుడిగానే కాక రాజకీయ నాయకుడిగా ఎందరికో సేవలు చేశారన్నారు. చింతలపూడి గ్రామానికి సర్పంచిగా పనిచేసిన సమయంలో గ్రామాభివృద్ధికి విశేషమైన కృషి చేశారన్నారు. గ్రామంలో అభివృద్ధిని పరుగెత్తించిన ఘనత ఠాగూర్‌కే దక్కుతుందన్నారు. ఠాగూర్ మరణం వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. వైద్య సేవలు అందించడంలో ఠాగూర్‌కు మించినవారు లేరనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. తొలుత ఆయన సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం రూత్‌రాణి స్వగృహంలో ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోయిన శివనాగరాజు, డక్కుమళ్ళ రవి, గేరా సుబ్బయ్య, షేక్ సుల్తాన్, గొట్టిముక్క పూర్ణచంద్రరావు, అన్నవరపు కృష్ణ చైతన్య, బివిఎస్ కృష్ణ, అబ్దుల్లా, వైద్యశాల సిబ్బంది, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# 4న ఉచిత మెగా వైద్య శిబిరం

**నూజెండ్ల, సెప్టెంబర్2, ప్రభాతవార్త:**

**మ్యాక్ ్స కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ నర్సరావుపేట వారి ఆధ్వర్యంలో మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 4వ తేది ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ యనమదల శివప్రసాద్, డాక్టర్ యనమదల శ్రీహర్ష, డాక్టర్ ఎస్. లక్ష్మిమానస, డాక్టర్ ఎన్. రంజిత్‌కుమార్, డాక్ ్టర్ శంకర్‌లు వైద్య శిబిరంలో పాల్గొంటారని మేనేజర్ వెంకట రామయ్య తెలిపారు. వివరాలకు సెల్: 9347195759, 9550394798కు సంప్రదించాలన్నారు.

# జై..భోలో గణేష్ మహారాజ్‌కు..జై...

**కొల్లిపర, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** గణేష్ ఉత్స వాలు మండలంలోని గ్రామాల్లో కన్నుల పండువగా జరుగుతున్నాయి. జైబోలో గణపతి మహారాజ్‌కు జై..అంటూ గ్రామాల్లో భక్తులు హోరెత్తిస్తున్నారు. ప్రతి గ్రామంలో మండపాలు ఏర్పాటు చేసి వినూత్నరీతిలో గణేష్ విగ్రహాలకు పూజలు నిర్వహించారు. తూములూరులో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే



అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ప్రతి రోజూ సాయంత్రం మండపాలను, వినాయకుడి విగ్రహాలను దేదీప్యమానంగా విద్యుత్‌ధీపాలు అలంకరణలతో తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్ళబోయే ముందు గణేష్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు చేసి లంబోదరుణికి ప్రణమిల్లుతున్నారు. మూడవరోజు కావటంతో మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ విగ్రహాలు నిమజ ్జనానికి తరలివెళ్ళాయి. లడ్డూ వేలంపాటలు నిర్వహించారు. స్వామివారి లడ్డూ దక్కించుకోవాలని భక్తులు పోటీపడి వేళం ద్వారా లడ్డును పొందారు. నిమజ్జనానికి తరలివెళ్ళిన బొజ్జగణపయ్యలకు నిర్వహాకులు భాజాభజంత్రీలు, బ్యాండు మేళాలు మోగిస్తూ తప్పెట్లు, బాణాసంచాలతో జైభోలో మహారాజ్‌కు అంటూ యువత కేరింతల మధ్య గణనాధులు నిమజ్జనానికి వెళ్ళారు. తీన్‌మార్ వాయిద్యాల నడుమ యువకులు చిందులు వేసారు. కేరింతలతో ఒకరిపై మరొకరు గులాంలు చల్లుకుంటూ నృత్యాలు చేసారు.. అనంతరం కళాకారులు స్వామివారి నామాలతో పాటకచేరీలు చేస్తూ భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తారు. అర్ధరాత్రి వరకు గ్రామాల్లో గణేష్ మహారాజ్‌ను ఊరేగిస్తూ కృష్ణానదిలో నిమజ్జనం చేసారు. భక్తులు నది వరకు గణేష్ వెంటనడిచారు.

# ఘనంగా వైస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

**కొల్లిపర, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13 వ వర్ధంతి వేడుకలు మండలంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కొల్లిపర, తూములూరు, అత్తోట యాదవపాలెం గ్రామాలతో పాటు పలు గ్రామాలు పర్యటించి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు



కొల్లిపరలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

వేసి ఘన నివాళులు అర్పించారు. వైసీపీ కొల్లిపర గ్రామపార్టీ అద్యక్షుడు భీమవరపు శివకోటిరెడ్డి ఆద్వర్యంలో వృద్ధులకు ఎమ్మెల్యే శివకుమార్ చేతులు మీదుగా దుస్తులు పంపిణీ చేసారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలన్నింటికీ పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, కొల్లిపర గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక, వైసీపీ నేతలు ఆరిమండ కృష్ణారెడ్డి, భీమవరపు శివకోటిరెడ్డి, తూములూరు పిఏసిఎస్ అద్యక్షుడు ఈమని హరికోటిరెడ్డి, మండల వైసీపీ కన్వినర్ ఆరిగ చంద్రశేఖరరెడ్డి, కళ్ళం వీరారెడ్డి, బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, గుడ్‌విల్ కృష్ణారెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, జొన్నల శివారెడ్డి, కూరపాటి రవిశేఖర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పిల్లి గంగాధర్‌రావు, మంద్రు రాజు, బొంతు వేణుగోపాల్‌రెడ్డి, అద్దంకి వేణుగోపాలరావు, అవుతు బసవపున్నారెడ్డి, మోర్ల శ్రీను, సిద్దెల చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలున్న ఆహారాన్ని భుజించాలి

**కొల్లిపర, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:**

కౌమార బాలికలు, గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని భుజించాలని సిడిపిఓ శైలజ పేర్కొన్నారు. శుక్రవారం కొల్లిపరలోని మండల పరిధిలోని అత్తోట, చివలూరు గ్రామాల్లో పౌష్టికాహార



మాసోత్స వాల సమావేశంలో ఆమె ప్రసంగించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవటం వలన కౌమార బాలికల్లో రక్తహీనత నివారించవచ్చున్నారు. పోషక విలువలు కలిగిన రాగి, జొన్నలు, కొర్రలు, సామలు, అరిగెలు, గంట్లు వంటి చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవం వలన శరీరానికి కావలసిన పోషక విలువలు పుష్కలంగా లభిస్తాయని చెప్పారు. పోషక ఆహార విలువలు కలిగిన ఆహార పదార్ధములను తీసుకోనుట వలన చిన్నారులలో వ్యాధినిరొధక శక్తి ఎక్కువుగా కలిగి ఉంటారన్నారు. అంతేగాక తల్లిదండ్రులు చిన్నారులకు ఆకుకూరలతో కూడిన ఆహారం అందిస్తే మరింత ఆరోగ ్యవంతులుగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదలకు కూడా దోహదపడతాయన్నారు. చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది, కిషోరీబాలికలు పాల్గొన్నారు.

# పతకాలు సాధించిన క్రీడాకారులకు అభినందనలు

**కొల్లూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** గత నెల ఆగష్టు 26 నుంచి 29 వరకు పంజాబ్ రాష్ట్రం అమృతసర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి ధాయ్ బాక్సి ంగ్ పోటీలలో కొల్లూరుకు చెందిన క్రీడాకారులు పతకాలు సాధించటం ఎంతో గర్వకారణమని సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ



నాగార్జున అన్నారు. శుక్రవారం క్రీడాకారులను ఆయన అభినందించారు. కొల్లూరుకు చెందిన మణిదీప్ రజతపతకం, మదన్, కె ఒంకార్, ముఖేష్‌రాజ్‌పుత్‌లు కాంస్య పతకాలు సాధించి ఈ ప్రాంతానికి గుర్తింపు తీసుకువచ్చారన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, ప్రజలు, తల్లిదండ్రులు, కోచ్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

**నాదెండ్ల, సెప్టెంబరు2, ప్రభాతవార్త:** గణపవరం సబ్‌స్టేషన్ పరిధిలోని మరమ్మత్తుల కారణంగా మండలంలోని గణపవరం సినిమాహల్ సెంటర్, రాజీవ్‌గాంధీ కాలని, వేలూరు రోడ్, జాతీయ రహదారికి ప్రక్కన ఉన్న పరిశ్రమలకు, యడ ్లపాడు మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని గృహ, వాణిజ్య, చిన్న మరియు భారీపరిశ్రమలకు ఉదయం 8.30నుంచి మద్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ట్రాన్స్‌కో డిఈఈ ఆర్ ఆశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

**దస్తావేజులు పోయినవి**

ఉప్పరపాలెం గ్రామం దాఖలు 73 సెంట్లు తాలుకు ది.28/4/1993 తేదిన పొన్నూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం. 556/1993 రు గల ఒరిజినల్ విక్రయ దస్తావేజు పోయినది. దొరికిన వారు సంప్ర: 7730009195.

# పిడుగురాళ్లలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

## -నివాళులర్పించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

**పిడుగురాళ్ల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**
మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలుచోట్ల వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు ,కార్యకర్తలు నివాళులర్పించారు. ప్రధాన రహదారిలోని వైఎస్ విగ్రహానికి గురజాల ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.. మహానేత ఉమ్మడి ఎపి సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్‌ను గుర్తుచేసుకోవటం ఆయన చేసిన పరిపాలనా సౌలభ్యం, ఆయన ప్రవేశపెట్టి సంక్షేమ పథకాల వలన ప్రజలు ఆయన్ని గుర్తుచేసుకుంటున్నారని అన్నారు.. రాష్ట్రం కష్టాల్లో ఉన్నపుడు వైఎస్ చేసిన పరిపాలన చూస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు



వైఎస్ విగ్రహానికినివాళులర్పించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, పార్టీ నాయకులు

ఆయన మీద అంతులేని అభిమానం, ప్రేమ, గుండెల్లో చిరస్థాయిగా నిలిచేప్రజానాయకుడు వైఎస్ అని అన్నారు.. పాలనలో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు.. గుంటూరుజిల్లాలో పులిచింతల ప్రాజెక్టును మొదలుపెట్టారని అన్నారు..నాలుగు ఏళ్లలో పూర్తిచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.. ఇళ్లులేని వారికి ఉచితంగా ఇళ్లు కట్టించి ఇవ్వటం, రైతులకు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం, ఇలా అన్ని విషయాల్లో వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. వైఎస్సార్ అడుగుజాడల్లో ఆయన తనయుడు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోనడిపిస్తున్నారని అన్నారు.. కార్యక్రమంలో పిడుగురాళ్ల వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 13 వ వర్ధంతి

**క్రోసూరు సెప్టెంబర్ 2 ప్రభాత వార్త :**
వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్ వద్ద, క్రోసూరు వైసీపీ పార్టీ కార్యాలయంలో, వెలుగు కార్యాలయం వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు, అన్నీ వర్గాల వారికి అందజేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత,ప్రతి హృదయం ఆరాధించే గొప్ప నాయకుడు వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెరుమాళ్ళపల్లి కోటయ్య, జడ్పిటిసి జమీలా గఫూర్,మండల పార్టీ అధ్యక్షుడు వెలది అప్పారావు, పాశం శ్రీనివాసరెడ్డి, సొసైటి అధ్యక్షుడు కోటిరెడ్డి,



తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, డాక్టర్ షరీఫ్,గార్లపాటి దాసు, అడితి ముస్తఫా, గంజినబోయిన శ్రీనివాసరావు, యర్రబాలెం వెంకయ్య, నారు శ్రీనివాసరెడ్డి, గారపాటి చిన్న కోటేశ్వరరావు, అత్తోట అప్పారావు, సర్పంచ్ మల్లా చందమామ, రహిమాన్, మేదర రోశయ్య, గనుపల్లి ఏసు, నాగవరం మస్తాన్‌వలి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళులు అర్పించారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**క్రోసూరు సెప్టెంబర్ 2 ప్రభాత వార్త :**
పెదకూరపాడు నియోజకవర్గం పరిధిలోని అమరావతి, పెదకూరపాడు, అచ్చంపేట, బెల్లంకొండ, క్రోసూరు మండలాల్లో రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ 51 వ బర్త్‌డే వేడుకలను



భారీ కేక్ కట్ చేస్తున్న జనసేన, బిజేపి నాయకులు

శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అచ్చంపేటలో సాయిబాబా కళ్యాణ మండపంలో అచ్చంపేట మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో సుమారు 45 మంది జనసేన పార్టీ నాయకులు, జనసేన సైనికులు రక్తదానం చేసారు. అనంతరం భారీ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్రోసూరులోని గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు ఉచితంగా పంపిణీ చేసారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గవర్నమెంట్ ఆసుపత్రి మరియు అంబేద్కర్ విగ్రహాల దగ్గర గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తవిటి భవన్నారాయణ, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి రామకృష్ణ, నియోజకవర్గ జనసేన పార్టీ ప్రతినిధి శాఖమూరి శ్రీనివాసరావు, వీరమహిళ నామాల పుష్ప, లత, ఐదు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు మట్టం వీరభద్రం, కడియం శివనాగేశ్వరరావు, అఖిల్, చలపతిరావు, తోటి రమాదేవి, బిజేపి పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గ్రంథం కోటేశ్వరరావు, మరియు నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలలో మహా అన్నదానాలు

**కారంపూడి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
గణేష్ మహోత్సవాలను పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆర్యవైశ్య యువజన సంఘం 45వ వార్షికోత్సవాన్ని పురస్కరించచుకొని గాంధీబొమ్మ సెంటర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆటోనగర్ ఓనర్స్ అండ్ వర్కర్స్ 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 3వేల మంది భక్తులు పాల్గొనగా, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానానికి 5వేల మంది భక్తులు పాల్గొన్నారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ 13వ వర్ధంతి

**వినుకొండ,సెప్టెంబర్2,ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద ప్రజల సంక్షేమానికి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అమలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి అని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కొనియాడారు. వైఎస్సార్ 13వ వర్ధంతిని పట్టణంలో వైకాపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వై.ఎస్‌కు ఘనంగా నివాళులర్పించారు. హనుమాన్‌నగర్, ఏనుగుపాలెం రోడ్డు, మార్కాపురం రోడ్డు తదితర ప్రాంతాల్లోని వైఎస్సార్ కాంస్య విగ్రహాలకు ఎమ్మెల్యే బొల్లా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆర్టిసి బస్టాండ్ సెంటర్‌లో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించి వై.ఎస్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప నేత వైఎస్సార్ అన్నారు. వైఎస్సార్ స్ఫూర్తిగా నేడు ఆయన తనయుడు వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. వై.ఎస్ అడుగుజాడల్లో వైకాపా పాలన కొనసాగుతుందని చెప్పారు. పట్టణంతోపాటు నూజెండ్ల, రవ్వారం, పమిడిపాడు, లింగముక్కపల్లి, ఉప్పలపాడు, బొల్లాపల్లి, ఈపూరులో పార్టీ నాయకులు వై.ఎస్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. పలు సేవా కార్యక్రమాలు, అన్నదానం, పులిహోర పంపిణీ చేవారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి, వార్డు కౌన్సిలర్లు, నియోజవకర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదిరుతరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**అచ్చంపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవర్ స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను శుక్రవారం పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు.. అలాగే సాయిబాబా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని గంధం కోటేశ్వరరావు, తిరువాయిపాటి ఆంజనేయులు



ప్రారంభించారు. 50 మందికి పైగా రక్తదానం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త, అభిమానులు పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని ఆయన బాటలో నడవాలన్నారు. అనంతరం స్థానిక ఆంజనేయస్వామి విగ్రహ సెంటర్‌లో పవన్ కళ్యాణ్ జన్మదిన కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి అనంతరామయ్య, నీలం ప్రసాద్, తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, పొలిశెట్టి చెంచయ్య, పొలిశెట్టి నరసింహారావు, వాసా శ్రీకాంత్, అడ్డేపల్లి రమేష్, వెంకయ్య, వెంకట్రావు, గోపి పాల్గొన్నారు.

# వాడవాడలా ఘనంగా వై.ఎస్.వర్ధంతి కార్యక్రమాలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**
దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో, వార్డుల్లో వర్ధంతి కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో వై.ఎస్.విగ్రహాలకు పూలమాలలు వేసి ఎం.పి.లు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు నివాళులర్పించారు. జొన్నలగడ్డ - రంగారెడ్డిపాలెం గ్రామాల మధ్యలో నూతనంగా ఏర్పాటు చేసిన వై.ఎస్.విగ్రహానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ దివంగత సిఎం వై.ఎస్.చూపిన బాటలో సిఎం జగన్‌తో కలిసి అడుగులు వేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఆయన ఆశయసాధనే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. 108, 104, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి పథకాలు ఆయన భౌతికంగా లేక 13 ఏళ్ళు గడుస్తున్నా అందరి గుండెల్లో సజీవంగా ఉన్నారన్నారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పేదల పెన్నిధిగా వై.ఎస్.రాజశేఖరరెడ్డిని పేర్కొన్నారు. ఆయన ఐదున్నర ఏళ్ళు మాత్రమే పాలించినా సువర్ణపాలన అందించారని తెలిపారు. ఎం.పి.ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ పేదవాడికి కష్టం వస్తే కుటుంబసభ్యునిగా స్పందించి వారిని ఆదుకునేవారని తెలిపారు. కురిసే వర్షంలో ఆయన కనిపిస్తారని అయోధ్యరామిరెడ్డి పేర్కొన్నారు. తొలుత ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు, మార్కెట్‌యార్డు ఛైర్మన్‌లు, సర్పంచ్‌లు, కార్పోరేషన్ ఛైర్మన్‌లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వై.ఎస్.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామిరెడ్డిపేటలోని పాత సమితి కార్యాలయం వద్ద వైద్యులు డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, శేషిరెడ్డి తదితరులతో కలిసి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సత్తెనపల్లిరోడ్డులోని బిసి కాలనీలోనూ, చంద్రబాబునాయుడు కాలనీలోనూ, మిట్టబజార్‌లోనూ, క్రిష్టియన్‌పాలెం, పెద్దచెరువు, షాలేంనగర్, రామిరెడ్డిపేట ప్రాంతాలలో వై.ఎస్.విగ్రహాలకు నివాళులర్పించారు. అదే విధంగా స్థానిక మార్కెట్‌యార్డులోనూ, ఆర్టీసీ యూనియన్ ఆధ్వర్యంలో, రిక్షా సెంటర్‌లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రొంపిచర్ల బిసి కాలనీలోనూ వైఎస్సార్ వర్ధంతిలో పాల్గొని ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రారంభించారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పాల్గొని వై.ఎస్.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకా పుల్లారెడ్డి, శనివారపు సుబ్బారెడ్డి, యన్నం వెంకట నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





జొన్నలగడ్డలో వై.ఎస్.విగ్రహావిష్కరణలో ఎం.పి.లు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే గోపిరెడ్డి,వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎం.పి.ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే గోపిరెడ్డి

# ఆహారభద్రత ప్రభుత్వ బాధ్యత

**నకరికల్లు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికీ ఆహార భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని సత్తెనపల్లి టిడిపి నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అధికారపార్టీకి చెందిన వారు దారి మళ్ళిస్తున్నారని విమర్శించారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం సరిహద్దులు దాటిపోతుందన్నారు. ఇతర దేశాలకు, రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. రేషన్ బియ్యం పంపిణీలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయన్నారు. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఆహారభద్రతపై జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గ స్థాయిలలో ఈ కార్యక్రమాలను నిర్వహించి ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకు టిడిపి కృషి చేస్తుందన్నారు. ప్రతి తెల్లకార్డుదారునికి జాతీయ ఆహారభద్రత చట్ట ప్రకారం ఉచిత బియ్యాన్ని అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం దిగమింగుతుందన్నారు. పేదల కడుపు కొడుతున్నారని విమర్శించారు. కరోనా సమయంలోనూ ఉచిత బియ్యాన్ని ప్రభుత్వంలోని కొందరు పక్కదారి పట్టించారని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో కేంద్రం అందించే బియ్యాన్ని తెల్లకార్డుదారులకు అందిస్తుంటే రాష్ట్రంలో మాత్రం ఇవ్వడం లేదన్నారు. అదే విధంగా రేషన్ కార్డులను నిబంధనల పేరుతో తొలగిస్తున్నారని నాగోతు శౌరయ్య తెలిపారు.

# హెచ్‌సిఎల్ కంపెనీకి 61 మంది ఎన్ఇసి విద్యార్థుల ఎంపిక

**నరసరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** హెచ్‌సిఎల్ సంస్థకు ఎన్ఇసి కళాశాలకు చెందిన 61 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తిలు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను



అభినందించారు. ప్రముఖ హెచ్‌సిఎల్ టెక్నాలజీలో కళాశాలకు చెందిన 61 మంది ఎంపిక కావడం సంతోషమన్నారు. ఎంపికైన విద్యార్థులకు రూ.4.25 లక్షలు వార్షిక వేతనం లభిస్తుందని తెలిపారు. కళాశాలకు ఎన్‌బిఏ , నాక్ ఏ ప్లస్ గ్రేడ్ వంటి గుర్తింపు ఉండటం వలన బహుళజాతి కంపెనీలకు తమ విద్యార్థులు సులభంగా ఎంపికవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కళాశాల అధ్యాపకులు ముజీర్ ప్రతిభ

**నరసరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**
ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఏ విభాగ అధిపతిగా విధులు నిర్వహిస్తున్న షేక్.ముజీర్ ఎడ్విన్ గ్రూప్ ఆఫ్ జర్నల్స్ ఎడిటోరియల్‌లో మెంబర్‌షిప్ పొందారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్ అధ్యాపకులు ముజీర్‌కు అభినందనలు తెలిపారు. ఎడ్విన్ గ్రూప్ అనేది ప్రముఖ విద్య పరిశోధనా సంస్థ అని అన్నారు. ఎంఎన్‌సి కంపెనీల నుండి తమ



విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ పంపించడంలో కృషి చేస్తున్న ముజీర్‌కు ఇటువంటి అరుదైన గౌరవం లభించడం సంతోషమని కార్యదర్శి కరీమ్ తెలియజేశారు. ముజీర్‌ను అభినందించిన వారిలో కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, డైరెక్టర్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ నాయకత్వంలో భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా మహాత్మాగాంధీ, అంబేద్కర్, పొట్టి శ్రీరాములు, వంగవీటి మోహన్‌రంగా, మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ



మాట్లాడుతూ జనసేన పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. తమకు తోచిన విధంగా నా సేన నా వంతు విరాళాలు ఇవ్వాలన్నారు. పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేంతవరకు నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, షేక్.అష్రూఫ్, బెల్లంకొండ అనీల్, ఆర్.కె.యాదవ్, మిరియాల సోము, తిరుమలశెట్టి శ్రీను, కమలం కొండలు, షేక్.మౌలాలి, సాంబ, ఎస్.డి.గౌస్, మల్లెపూల దుర్గాకుమారి, మిరియాల సుబ్బమ్మ, దాసరి శివలీలా, నిర్మలా పాల్గొన్నారు.

# వైఎస్సార్ ప్రభుత్వ పతనం ప్రారంభమైంది

**నరసరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వ పతనం ప్రారంభమైందని, ప్రభుత్వ ఉద్యోగులపై ఉక్కుపాదం మోపుతూ ఉద్యోగ సంఘం నేతలపై కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. ఉద్యోగుల శాంతియుత ఉద్యమానికి తెలుగుదేశంపార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు వారంలో సిపిఎస్ రద్దు చేస్తానని ఉద్యోగులకు వై.ఎస్.జగన్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మూడేళ్ళు గడుస్తున్న తమకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని శాంతియుత మార్గంలో ఉద్యోగులు ఉద్యమం చేస్తున్నారని తెలిపారు. హామీని అమలు చేయకపోగా నాయకులపై అక్రమ కేసులు పెట్టడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ సంఘ నాయకులపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలన్నారు. సిపిఎస్ ను రద్దు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులపై



మాట్లాడుతున్న జి.వి.ఆంజనేయులు

బైండోవర్ కేసులను పెట్టడం జరిగిందన్నారు. పాఠశాలల్లో సైతం ఉపాధ్యాయులను భయపెడుతున్నారని తెలిపారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ఖండించారు. ప్రజల భద్రత కోసం పని చేయకుండా ప్రభుత్వానికి వంతపాడటం దారుణమన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల ఉద్యమానికి తెలుగుదేశంపార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు తెలిపారు.

# దివ్యాంగులకు ట్రై సైకిల్, చెవిటి మిషన్ అందజేత

**నరసరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** దివ్యాంగులకు ట్రై సైకిల్, చెవిటి మిషన్‌ను ఎమ్మెల్యే గోపిరెడ్డి శుక్రవారం అందజేశారు. స్థానిక మార్కెట్‌యార్డులో వైఎస్సార్ 13వ వర్ధంతి సందర్భంగా



దివ్యాంగులకు చెవిటి మిషన్, ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గోపిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి ఎనిమిది సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారి దేవర మహికి ట్రై సైకిల్‌ను అందించారు. అదే విధంగా తొమ్మిది సంవత్సరాల వయస్సు ఉన్న ఎం.జావర్‌కు చెవిటి మిషన్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ గోపిరెడ్డి ఛారిటీస్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు మంచి మనస్సుతో ఇటువంటి సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. దివంగత సిఎం వై.ఎస్.చిన్నారుల గుండె ఆపరేషన్‌లకు దేశంలోనే తొలిసారిగా ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారన్నారు. అదే విధంగా పుట్టుకతోనే మూగ, చెవుడు ఉన్న చిన్నారుల శస్త్ర చికిత్స కొరకు ప్రభుత్వం తరపున రూ.6 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. నేడు ఆయన బాటలోనే సిఎం వై.ఎస్.జగన్ మరో అడుగు ముందుకేసి ఇటువంటి సమస్య ఉన్న చిన్నారుల కోసం రూ.13 లక్షలను ప్రభుత్వం తరపున అందిస్తున్నారని, వారి గొప్ప మనస్సుకు ఇది నిదర్శనమని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు.

# జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసిన డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను నరసరావుపేట టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. తాజా రాజకీయాలు, రాష్ట్రంలోని పరిస్థితులను చర్చించారు.



ఎన్నికలకు సిద్ధంగా ఉండేలా పార్టీ శ్రేణులను సమావేశంలో చంద్రబాబునాయుడు దిశ నిర్దేశం చేశారని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. అదే విధంగా పల్నాడు ప్రాంతంలోని నియోజకవర్గాల్లో ఉన్నటువంటి రాజకీయ పరిస్థితులను పార్టీ అధినేతలతో చర్చించినట్లు ఆయన తెలిపారు. తనతో పాటు పల్నాడు జిల్లా నాయకులు జి.వి.ఆంజనేయులు, ప్రత్తిపాటి పుల్లారావు, వేల్పుల సింహాద్రియాదవ్, నల్లపాటి రాము తదితరులు ఉన్నట్లు డాక్టర్ అరవింద్‌బాబు వివరించారు.

## ఉప్పలపాడు సచివాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**నూజెండ్ల, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ మండలంలోని ఉప్పలపాడు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం సందర్శించారు. అలాగే కంభంపాడు జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాలను సందర్శించారు, అదే విధంగా రైతు భరోసాకేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బంది జగనన్న పాలవెల్లవ కార్యక్రమంపై అవగాహన కల్పించి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘననివాళి



**యడ్లపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతి వేడుకలు మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. యడ్లపాడు గ్రామాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కె విజయ్‌కుమార్, రాష్ట్ర నాయకులు చల్లా యఘ్నేశ్వరరెడ్డి, గ్రామ నాయకులు సుభాని పాల్గొని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు అయన చేసిన సేవలు ఎనలేనివని, అటువంటి మహానేతను మరవలేమని, లబ్ధిపొందిన ప్రతి వ్యక్తి అయనను తమ గుండెలలోపెట్టి పూజించుకుంటున్నారని అన్నారు. తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అయా గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని దివంగతనేతకు నివాళులు అర్పించారు.

## పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న వైకాపా

**చిలకలూరిపేట, సెప్టెంబరు2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజలకు పలురకాల సంక్షేమ పథకాలను అందిస్తున్న ఎకైక ముఖ్యమంత్రి జగనన్న అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడదల రజిని అన్నారు. శుక్రవారం పసుమర్రులోని 15,16 వార్డులలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం 3సంవత్సరాలలో పేద, బడుగు, బలహీన, ముస్లిం మైనారిటి వర్గాలకు చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ వివరించారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాల ముద్రించిన జాబితాను మంత్రి స్వయంగా అందచేశారు. అన్నిరకాలుగా అండదండలుగా ఉంటున్న జగనన్నకు సహకారం అందించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో 15,16 వార్డుల కౌన్సిలర్లు జాలాది సుబ్బారావు, షేక్ మస్తాన్‌వలి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్‌యార్డు ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, చిలకలూరిపేట, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, చిలకలూరిపేట యంపిపి దేవినేని శంకర్రావు, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, వైసిపి కౌన్సిలర్లు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ విడదల గోపి, సొసైటి ఛైర్మన్ తోట బ్రహ్మ స్వాములు, వివిధ వార్డులకు చెందిన వైసిపి నాయకులు పాల్గొన్నారు.



**పసుమర్రులో గడప గడప కార్యక్రమంలో మహిళతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని**

## పట్టణంలో ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**చిలకలూరిపేట టౌన్, సెప్టెంబరు2, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు



వేడుకలను శుక్రవారం జిల్లా జనసేన కార్యదర్శి తోట రాజారమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బొప్పూడి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంనందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రినందు రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీచేశారు. పట్టణంలో కళామందిర్ సెంటర్‌వద్ద బారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 50కేజీల బారికేక్‌ను ఉమ్మడి గుంటూరుజిల్లా జనసేన కార్యదర్శి తోట రాజారమేష్, జనసేన పార్టీ నాయకులు పఠాన్ ఖాదర్‌భాష, మునీర్‌హసన్, గల్లా వెంకట్రావు ఆధ్వర్యంలో కట్‌చేసి కార్యకర్తలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు లీలాకిషోర్, శంకర్, జి రాజా, తోటకూర రమేష్, స్టీల్ అంజి, యం మోహన్, రామారావు, శంకర్, పెద్దింటి సుమలత, కోటేశ్వరమ్మ, యర్రంశెట్టి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పేదల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్సార్

**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఆర్కే



మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన బాటలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రజలందరి సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. నాగార్జున సాగర్ రింగురోడ్డులో మున్సిపల్ ఛైర్మన్ తురక కిషోర్ ఆధ్వర్యంలో, రైల్వే స్టేషన్‌లో యరబోతుల శ్రీను, చుండూరు రోశయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు పిఆర్కేను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కామనబోయన కోటయ్య, బూదాల మరియమ్మ, పోలా శ్రీను, సిద్దయ్య, చందూ, కంభంపాటి అనిల్‌కుమార్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలువురు పులిహోర, అన్నదానాలు చేశారు.

**దుర్గి,.....**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి 13వ వర్ధంతి దుర్గి మండలంలో ఆయన



అభిమానులు ఘనంగా నిర్వహించారు. దుర్గి మండలపరిషత్ కార్యాలయం వద్ద జరిగిన వర్ధంతి వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతకముందు బస్టాండ్ సెంటర్‌లోని వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో రాజశేఖరరెడ్డి అభిమానులు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజశేఖరరెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపి ఏమూరి సునీతాశంకర్, ఎంపిటిసి శెట్టిపల్లి యలమంద, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, కపలవాయి శ్రీనివాసరావు, బుచ్చిబాబు, చిన్నవెంకటయ్య, హుసేన్, సుబ్రమణ్యం, జంగా కొండలు, కొత్తా వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, వెంకట్రామయ్య, శివరాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కారంపూడి.......**

పేదల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసి షేక్ షఫీలు అన్నారు. శుక్రవారం జననేత వైఎస్సార్ 13వ వర్ధంతి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. కారంపూడిలో కోట బురుజు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి



వైసిపి యూత్ మండల అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ ఆదినారాయణ కాలనీలో వైఎస్సార్ చిత్రపటానికి జెడ్పిటీసి షేక్ షఫీ, జిల్లా నాయకులు కొమ్ము చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒప్పిచర్ల గ్రామంలోని పొట్టి శ్రీరాముల కాలనీలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి వైఎస్సార్ అన్నారు. ఆయన పెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ సీఎం జగన్ అమలుచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మడల పార్టీ కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, బొమ్మిన అల్లయ్య, చింతల శ్రీనివాసరావు, సర్పంచ్ తేజానాయక్ ప్రమీలాబాయి, మేకపోతు వెంకటరమణ, పాతూరు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**విజయపురిసౌత్ .......**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 13వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విజయపురిసౌత్, తాళ్ళపల్లి గ్రామాలలో వైఎస్సార్ విగ్రహాలకు వైకాపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాజీ సభ్యులు, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వై.ఎస్.



రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎన్నో సాగునీటి ప్రాజెక్టల నిర్మాణానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం తాళ్ళపల్లి ఎస్సీ కాలనీలో రహదారులకు ఇరువైపులా వంద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నాగులవరం మండల నాయకులు బూడిద శ్రీనివాసరావు, వైకాపా జిల్లా కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు, సర్పంచ్ జూకూడి వెంకటరామయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల ఛైర్మన్ బూడిద సైదులు, వైకాపా మహిళా అధ్యక్షురాలు లాకా రమణ, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా పాలనకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు

**నూజెండ్ల, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని మళ్లీ అధికారం వైకాపాకే దక్కుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ధీమా వ్యక్తం చేశారు. గడప–గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మహిళలు వీర తిలకం దిద్ది హారతులు పట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు గత మూడేళ్ళగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి ప్రభుత్వ కరపత్రాలు అందజేశారు. గ్రామ సచివాలయ వాలంటీర్లుతో కలిసి సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పింఛన్లు అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు, లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో కంటే ప్రభుత్వ పరిపాలన ఎంతో బాగుందని తమ మద్దతు వైకాపాకే ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వివిధ పథకాల రూపేనా ప్రతి కుటుంబానికి రూ. 1లక్ష వరకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొంది ఆర్థికంగా బలపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని వై.ఎస్



విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేద ప్రజలకు వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు. వై.ఎస్ ఆశయాలకు అనుగుణంగా ఆయన తనయుడు వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, మండల వైకాపా సీనియర్ నాయకులు బత్తుల చిన్నబ్బాయి, ఒంగూరి ప్రసాద్, ముప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైఎస్సార్

**కొల్లూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** స్థానిక కొల్లూరులో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కొల్లూరులోని సచివాలయం ఒకటి పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయాలేదాని మంత్రి నాగార్జున అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని వాటిలో 108 అంబులెన్స్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. తండ్రి బాటలోనే కొడుకు జగన్మోహనరెడ్డి పేదవారికి ఇళ్ళ స్థలాలు ఇచ్చి వాటిలో గృహాలు నిర్మించుకునేవిధంగా చేస్తున్నారరన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు అధికార పార్టీ ప్రజలకు ఏం చేస్తున్నదని ఎద్దేవా చేసినట్లు మాట్లాడటం ఎంతవరకు సబబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కూచిపూడి మోషే, చిలకా ప్రకాష్, ఆళ్ళమూడి మధుబాబు, వేమూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ బి ఏడుకొండలు, జడ్‌పిటిసి చొప్పర సుబ్బారావు, వైస్‌ఎంపిపి మురాల రాంబాబు, వైసిపి నాయకులు ఘంటా శివరంగారావు, కె సాంబశివరావు, సుబ్బారావు, నర్రా అప్పయ్య, మాధవరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

**రేపల్లే .....** స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎంపి మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శుక్రవారం స్థానిక వైస్‌ఆర్‌సిపి కార్యలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటరులో ఉన్న వైయస్‌విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మోపిదేవి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతి పేదవాడు కార్పోరేట్ వైద్యం పొందాలని ఉద్దేశ్యముతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రవేపెట్టి పేద ప్రజల ఆరోగ్యం సంరక్షించారన్నారు. ఎందరికో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుండె జబ్బులు ఉన్నావారికి ఆపరేషన్లు చేయించారన్నారు. రైతులకు ఋణసౌకర్యం కల్పించి రైతులను ఆదుకున్నారన్నారు. ఆ మహనేత చనిపోయి నేటికి 13 సంవత్సరాలు గడిచిన ఇప్పటికి ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచారని కనీ నటిపర్వమైనారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి బాటలో నడుస్తూ తన తండ్రి కన్న మిన్నగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దేవినేని మల్లిఖర్జునరావు, మున్సిపల్‌చైర్మన్ కట్టా మంగ, వైసిపి నాయకులు జి ప్రశాంత్‌కుమార్, గద్దం రాధాకృష్ణమూర్తి, తదితరుల పాల్గొన్నారు. అనంతరం బసవేశ్వర దియేటర్ ముందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.





**స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎంపి మోపిదేవి వెంకటరమణారావు, స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి మాట్లాడుతున్న మంత్రి నాగార్జున**

# రాష్ట్రానికి డాక్టర్ వైఎస్సార్ చేసిన సేవలు మరువలేనిని



చిలకలూరిపేట, సెప్టెంబరు2, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాలకు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని అన్నారు. శుక్రవారం వైసిపి కార్యాలయంలో డాక్టర్ వైయస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ విగ్రహానికి మంత్రి విడదల రజిని పూలమాలవేసి నివాళులు అర్పించారు. రైతులకోసం ఎత్తిపోతల పథకాలు, పేద, బడుగు, బలహీనవర్గాల కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని, డాక్టర్ వైయస్ఆర్ తీసుకువచ్చి పేదల గుండెల్లో కొలువైఉన్నాడని మంత్రి రజిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్‌యార్డు ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, చిలకలూరిపేట, నాదెండ్ల జడ్‌పిటిసిలు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, చిలకలూరిపేట యంపిపి దేవినేని శంకర్రావు, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, వైసిపి కౌన్సిలర్లు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ విడదల గోపి, సొసైటి ఛైర్మన్ తోట బ్రహ్మస్వాములు, పార్టీ నాయకులు తాళ్ల అంజిరెడ్డి, కొండవీటి ఆంజనేయులు, వివిధ వార్డులకు చెందిన వైసిపి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



**పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న మంత్రి విడదల రజిని**

తెలుగురాష్ట్రాల మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమాలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడదల రజిని ప్రారంభించారు. అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ వైయస్ఆర్ విగ్రహనికి మంత్రి విడదల రజిని పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి ఎర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి విడదల రజిని ప్రారంభించారు. కళామందిర్ సెంటర్‌వద్ద పార్టీ నాయకులు సాపా సైదావలి ఎర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి విడదల రజిని ప్రారంభించారు. అదేవిధంగా పసుమర్రు గ్రామంలో వైసిపి కౌన్సిలర్లు జాలాది సుబ్బారావు, షేక్ మస్తాన్‌వలిలు ఎర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలను మంత్రి విడదల రజిని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్‌యార్డు ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, చిలకలూరి పేట, నాదెండ్ల జడ్‌పిటిసిలు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, చిలకలూరిపేట యంపిపి దేవినేని శంకర్రావు, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, వైసిపి కౌన్సిలర్లు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ విడదల గోపి, సొసైటి ఛైర్మన్ తోట బ్రహ్మస్వాములు, వివిధ వార్డులకు చెందిన వైసిపి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

**నాదెండ్ల......** మండలంలో పలుగ్రామాలలో శుక్రవారం తెలుగురాష్ట్రాల మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. గణపవరం, నాదెండ్ల, సాతులూరు, చందవరం, చిరుమామిళ్ల, కనపర్రు, అమీన్‌సాహెబ్‌పాలెం, గొరిజవోలు, తూబాడు గ్రామాలలో వైయస్ఆర్ విగ్రహాలకు ఆయా గ్రామాలకు చెందిన పార్టీనాయకులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, యంపిపి తలతోటిరాణి, సొసైటి అధ్యక్షుడు సింగారెడ్డి కోటిరెడ్డి, కాట్రు రమేష్, వైసిపి నాయకులు కెల్లంపల్లి సుందర్రావు, గొంటు శ్రీనివాసరెడ్డి, గుర్రం ఉపేంద్ర తదితరులు పాల్గొని వైయస్ఆర్‌కు నివాళులు అర్పించారు.



**చీరాలరోడ్‌లో**

మాజీముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని చీరాలరోడ్‌లో ఉన్న బాపూజి వృద్ధాశ్రమంలో వైసిపి నాయకుడు పూసా రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రంజిత్, మోషే, భరత్, ఖాదర్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్సీ కమ్యూనిటీ సైన్స్ దరఖాస్తుల గడువుతేదీ పొడిగింపు

**గుంటూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**
ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సామాజిక విజ్ఞాన కళాశాలలో బిఎస్సీ (ఆనర్స్) కమ్యూనిటీ సైన్స్ కోర్సులో ప్రవేశాలకు గానూ దరఖాస్తుల స్వీకరణ గడువు తేదీని సెప్టెంబర్ 9వ తేదీ వరకు పొడిగించటమైనదని అసోసియేట్ డీన్ శుక్రవారం ప్రకటన చేశారు. ఈ కోర్సులో ప్రవేశానికి ఇంటర్‌లో బైపిసి లేదా ఎంపిసి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 'పొదుపు చర్యలతో పేదల జీవితాలకు ఆర్థికభద్రత'

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పోస్టాపీస్ పొదుపు ఖాతాల ద్వారా పేద వ్యక్తుల,కుటుంబాల ఆర్థిక భద్రతకు భరోసా ఉంటుందని ఇండ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ గుంటూరు త్రీ సేల్స్ ఆఫీసర్ అజయ్‌కుమార్ పేర్కొన్నారు.గురువారం స్థానిక పేరేచర్ల శివ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని ఉడుత వేణుగోపాల్ ఆర్థిక సహకారంతో పోస్టాఫీస్ ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం ద్వారా స్వీపర్‌గా పనిచేస్తున్న మార్తమ్మకు భర్త యేసురాజు



మరణానంతరం భీమా రెండు లక్షల రూపాయలను అందజేశారు.ముఖ్యఅతిధిగా హాజరైన అజయ్‌కుమార్ మాట్లాడుతూ పేద మద్య తరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వాలు,స్వచ్ఛంద సంస్థలు మరింత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.శివఅయిల్ ఫిల్లింగ్ స్టేషన్ వేణుగోపాల తమ దగ్గర పనిచేసే సిబ్బంది 20మందికి పోస్టల్ బీమా పథకానికి ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని చెప్పారు.తమ పరిధిలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ బంక్‌ల్లో పనిచేసే సిబ్బంది అందరికి పోస్టాఫీస్ పొదుపు ఖాతాలు ప్రారంభిచేలా పెట్రోల్ బంకుల యాజమాన్యాలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ మేనేజర్ మునగాల నాగార్జున మాట్లాడుతూ ప్రతి భారతీయ పేద,మధ్యతరగతి పౌరుడు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమి యోజన ద్వారా సంవత్సరానికి కేవలం రూ.440 ద్వారా పొదుపు చేసుకున్న కుటుంబంలోని వ్యక్తి సాధారణ లేక అనారోగ్యంతో మరణించిన రెండు లక్షల రూపాయలు బీమా అందుకుంటారని చెప్పారు.ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన ద్వారా కేవలం సంవత్సరానికి రూ.20లు పొదుపు చేసుకోవడం ద్వారా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.2లక్షల బీమా వారి కుటుంబానికి అందజేస్తారని తెలిపారు.అసంఘటిత కార్మికులు,పేద వర్గాలు పోస్టాఫీసు పొదుపు,బీమా పథకాల్లో చేరి కుటుంబ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు.కార్యక్రమంలో పోస్ట్‌మాస్టర్ తురక మమత,మదర్ థెరిస్సా మహిమా సేవా సమితి అధ్యక్షులు సముద్రాల కోటేశ్వరరావు,బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ శివ,పోస్టల్ మెయిన్ ఓవర్సిస్ గాత్రం కోటయ్య ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# 'అవగాహన'లో వైఎస్ వర్ధంతి

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** ఒక ముఖ్యమంత్రిని ప్రజలు తమ ఆప్తుడుగా భావించిన ఘనత ఎవరికైనా దక్కిందంటే అది వైఎస్సార్‌కే నని వైఎస్సార్ అంటే చెరగని



చిరునవ్వు,సంక్షేమ సంతకమని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో సినీయర్ ఇంజనీర్,విశ్లేషకులు సదాశివమ్ మాట్లాడుతూ నిజమైన నాయకులు ఓట్లనుండి కాదు జనం గుండెల్లోనుండి పుడతారని చెప్పటానికి నిలువుటద్దం వైఎస్సార్ అన్నారు.విద్యావేత్త రవిబాబు మాట్లాడుతూ ఒక్కచిరునవ్వుతో పేదల కష్టాలకు ఒక్కమాటతో రాష్ట్ర సమస్యలకు ఒక్క సంతకంతో అన్నదాత ఇబ్బందులకు చెక్ పెట్టిననేత వైఎస్సార్ అన్నారు.సీనియర్ అధ్యాపకుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ తెలుగు రాజకీయ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడికి దక్కని అపూర్వ ఆదరణ ఒక్కవైఎస్సార్ కే దక్కిందన్నారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు వెంకటరత్నం,హరి,నారపరెడ్డి,మురళీకృష్ణ,తదితరులు ప్రసంగించారు.

# దేశ భక్తులకు దివ్యభూమి భారతదేశం

## --'రక్షాబంధం' ఆవిష్కరణలో మండలి బుద్ధప్రసాద్

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** దేశభక్తుల దివ్యభూమి భారతదేశం అని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ ఉప సభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ భావించారు.గుంటూరు అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలోని వివేకానంద సెమినార్ హాల్లో "అమరావతి సాహితీమిత్రులు" శుక్రవారం సాయంత్రం నిర్వహించిన చిటిప్రోలు వెంకటరత్నం రచించిన "రక్షాబంధం" నాటక గ్రంధావిష్కరణ సభలో ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొని గ్రంధాన్ని ఆవిష్కరించి



ప్రసంగించారు.భారతీయ దేశ భక్తులలో పురుషోత్తమ చక్రవర్తికి ఒక ప్రత్యేకస్థానం ఉందని,పురుషోత్తముని నీతి,నిజాయితీ వెలువరించే చక్కని నాటకం రాయడం అభినందనీయం అన్నారు.వెంకటరత్నం తమ తండ్రి,కీర్తిశేషులు చిటిప్రోలు కృష్ణమూర్తి రాసిన "పురుషోత్తముడు" సాహిత్య అకాడమి బహుమతి పొందిన పద్యకావ్యాన్ని పద్య నాటకంగా రచించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అమరావతి సాహితీమిత్రులు సంస్థ సంస్థాపకులు డాక్టర్ రావి రంగారావు అధ్యక్షత వహించిన సభలో మిర్యాలగూడ ఆర్యసమాజం అధ్యక్షులు ఓరుగంటి లక్ష్మీదేవి వెంకటరత్నం దంపతులకు వేదాశీర్వచనాలు అందించారు. గ్రంథ పరిచయం చేస్తూ ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు పురుషోత్తముడికి రుక్సానా రక్షాబంధన్ కట్టి అలెగ్జాండర్‌ను చంపవద్దని వరం అడగటం ప్రధాన అంశం కాబట్టి నాటకానికి రక్షాబంధం అని పేరు పెట్టడం బాగుందన్నారు.భారతీయ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనమైన పురుషోత్తముడు రుక్సానాకు ఇచ్చినమాట ప్రకారం అలెగ్జాండర్ చిక్కినా చంపకుండా వదిలేశాడని,పైగా అందుకు తన కుమారుడ్ని కోల్పోవలసి వచ్చిందని నాటకం చక్కగా తెలియజేస్తుందన్నారు.ప్రత్యేక అతిధిగా పాల్గొన్న మరో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మీ వెంకటరత్నం నాటక రచనలో పాటించిన అనేక సంవిధాన విశేషాల్ని తెలియజేశారు.ప్రముఖ కవి బీరం సుందరరావు ప్రసంగిస్తూ నాటకంలో తండ్రిగారి పద్యాలను మద్యమద్యలో చాలా నేర్పుగా రచయిత వినియోగించుకున్నారని,స్వతంత్ర్యంగా కూడా కొన్ని గేయాలు రాశారని మెచ్చుకున్నారు.రచయిత వెంకటరత్నం,వారి సతీమణి జయప్రభను అమరావతి సాహితీమిత్రులు సంస్థ పక్షాన ముఖ్యఅతిధిగా డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు.సభలో సంస్థ కన్వీనర్ పింగళి భాగ్యలక్ష్మీ,చిటిప్రోలు సుబ్బారావు,కృష్ణకుమారి,వర్ధిని,సూర్యతేజస్విని మొదలైనవారు పాల్గొన్నారు.

# పౌష్టికాహార మాసోత్సవ ర్యాలీ

**పెదనందిపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** పౌష్టికాహార మాసోత్సవంలో భాగంగా పెదనందిపాడు మండలం నాగులపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకావిలువలు ఉన్న ఆహార పదార్థాలు ఆకుకూరలు,చిరుధాన్యాలు,పప్పుదినుసులు ఆహారంలో



తీసుకోవడం వలన రక్తహీనత రాకుండా తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదగటానికి పోషక విలువలున్న ఆహారం ఎంతో అవసరం పోషకాహార లోపం ఏర్పడితే అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి.పోషకాహారంలో సమపాళ్ళల్లో పిండి పదార్థాలు,విటమిన్స్,మినరల్స్ ఉండేలా చూడడం వల్ల చిన్నారుల పెరుగుదలకు అభివృద్ధికి దోహదపడతాయి.సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరం అని సూపర్‌వైజర్ భారతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో పోషకా విలువలు ఉన్న ఆహార పదార్థాలు ఫుడ్‌స్టాల్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ శ్రీలక్ష్మీ,ఏఎన్ఎం సుజాత,మహిళా పోలీస్ కృష్ణకుమారి,ఈఎం స్కూల్ హెచ్ఎం శివశంకర్,తల్లులు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి

**పెదనందిపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి శుక్రవారం పెదనందిపాడు మండలం మరియు గ్రామంలో రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి సందర్భగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మాజీ హోమ్‌శాఖ మంత్రి ప్రత్తిపాడు శాసనసభ్యులు,గుంటూరు జిల్లా యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకతోటి సుచరిత ,తదనంతరం గ్రామంలోని వినాయక చవితి వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తర్వాత భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పద్మారావు, ప్రత్తిపాడు మార్కెట్‌యార్డు డైరెక్టర్ షేక్ ఖాశీంపీరా,సాంబ శివరావు,గుల్జార్ బేగం హనుమంతరావు,సునీల్,దివి రాంబాబు,



కమ్మ సాంబశివరావు,ఖాశీంబి,నరసింహారావు,సురేష్, దానమ్మ,భూషయ్య,దుర్గాప్రసాద్,కట్ట రమేష్,జేసుదాస్,మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**గుంటూరు రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం లదివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఆయన



చిత్రపటానికి పలువురు పూల మాలలువేసి ఘనంగా నివాళి అర్పించారు. చినపలకలూరులో జరిగిన కార్యక్రమంలో గుంటూరు రూరల్ మండల జడ్పీటీసీ సభ్యులు తుమ్మల సుబ్బారావు ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాయల్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు దాసరి నాగరాజు, తోట బాలకృష్ణ, ముల్లపూడి వెంకటేశ్వర్లు, సోమయ్య, నరేష్, ఉరుము, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. చల్లావారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఆరుదల సాంబశివరావు, మండల ఉపాధ్యక్షులు ఇంటూరి పద్మావతి, ఎంపీటీసీ నాగరాజు, ఉపసర్పంచ్ తిమ్మిశెట్టి శంకర్, గ్రామ కార్యదర్శి లక్ష్మి, వీఆర్‌వో లూర్ధురాజు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న నగర్ గృహసముదాయాలపై కలెక్టర్ సమీక్ష

**మంగళగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** గృహ సముదాయాల్లో మౌలిక సౌకర్యాల పనులను త్వరితగతిన పూర్తిచేసి అక్టోబర్ 2 నాటికి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం మంగళగిరి--తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లాకలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు,మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డిలతో కలసి జగనన్న



నగర్ గృహ సముదాయాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు జగనన్న నగర్ గృహ సముదాయాల్లో డ్రైన్లు,రోడ్లు,విద్యుత్ సౌకర్యం,తాగునీరు ఇతర మౌలిక సదుపాయల కల్పన పనులు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు.సెప్టెంబర్ 20నాటికి డ్రైయిన్లు,రోడ్లు,మంచినీటి సౌకర్యం,25నాటికి విద్యుత్ సౌకర్యం పనులు త్వరితగతిన పూర్తిచేయడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు.పెండింగ్‌లో ఉన్న జగనన్న నగర్ గృహ సముదాయాల రిజిస్ట్రేషన్ మరియు మార్టగేజ్ పనులన్నీ సెప్టెంబర్ 9నాటికి పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జగనన్న నగర్ ఇళ్ళ లబ్దిదారులకు బ్యాంకర్లు రుణాలు త్వరితగతిన అందించాలని కోరారు.ఇళ్ళ రిజిస్ట్రేషన ప్రక్రియపై ప్రతిరోజు నివేదికను వాట్సాప్ ద్వారా తనకు తెలియజేయాలని,ఎవరికైనా సమస్యలుంటే శాసనమండలి సభ్యులు,స్థానిక శాసనసభ్యులు,తన దృష్టికి తీసుకురావాలన్నారు.జగనన్న ఇళ్ళ లబ్దిదారులకు ఇళ్ళను అక్టోబర్ 2నాటికి అందించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కమీషనర్ శారదాదేవి,పిడి మెప్మా వెంకటనారాయణ,పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి,డిఈ కృష్ణారెడ్డి,లీడ్ బ్యాంక్ మేనేజర్ ఈ రాంబాబు,టిడ్కో ఎస్ఈ చిన కోటేశ్వరరావు,ఈఈ జి.ప్రసాదరావు,ఏఈ మధు,విద్యుత్‌శాఖ ఎస్ఈ డాక్టర్ విజయ్‌కుమార్,ఏడి సత్యనారాయణ,ఎజేనీ ప్రతినిధి టి. కృష్ణ,టిడ్కో, నగరపాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేదపాఠశాలకు చెందిన 22మంది విద్యార్థులకు యన్‌సిసి సర్టిఫికెట్లు

**చిలకలూరిపేట, సెప్టెంబరు2,ప్రభాతవార్త:**
పట్టణంలోని వేదపాఠశాలకు చెందిన 22మంది విద్యార్థులు యన్‌సిసి పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు. వీరందరికి శుక్రవారం 25ఎ వియన్‌యన్‌సిసి గుంటూరు విభాగంనుంచి యన్‌సిసి అధికారి నాగమల్లేశ్వరరావు పాఠశాల ఆవరణలో యన్‌సిసి ఎ సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూప మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి ధైర్యసాహసాలకు యన్‌సిసి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి మాట్లాడుతూ యన్‌సిసి విద్యార్థులను ఆరోగ్యంగా ఉండేటట్లు యన్‌సిసి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని, తద్వారా విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని వివిరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి వాణి, వెస్ ప్రిన్సిపల్ గౌస్, ఇన్‌చార్జి పి మనోహర్, వి పార్ధసారధి, పాఠశాల కోఆర్డినేటర్ టీనా తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీని ప్రధాని చేయటమే రాజన్న లక్ష్యం

**చిలకలూరిపేట, సెప్టెంబరు2,ప్రభాతవార్త:**
రాహుల్‌గాంధీని ప్రధానిచేయటమే మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ఆర్ లక్ష్యమని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ యం రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో



డాక్టర్ వైయస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీనాయకులు పూలమాలల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు చేరెడ్డి శ్రీరాంరెడ్డి, నసిరుద్దీన్, షేక్‌భాష, షేక్ కరిముల్లా, అమరలింగేశ్వరరావు, వెంకటరత్నం , శ్యాంబాబు, హరిబాబు, పల్లెపోగు రాజు, కె రాజ,ఆంజనేయులు, సాంబశివారెడ్డి, ఈశ్వర్, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, కోండలు, మస్తాన్, హుస్సేన్, ఇమ్మానియేల్, శ్రీనివాసరావు, వెంకటేష్, ప్రభుకుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గుంటలు పడిన రోడ్డుకు మరమ్మత్తులు

**యడ్లపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బోయపాలెం నుండి సంగం గోపాలపురం వైపు వెళ్లే రహదారి గుంటల మయం అయ్యి వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందికరంగా మారింది. వర్షాలకు గుంటలలో నీరు చేరటం వలన చిన్నపాటి వాహనదారులకు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ రహదారి అర్‌అండ్‌బీ వారి పర్యవేక్షణలో ఉన్నప్పటికి వారు ఎటువంటి మరమ్మత్తులు చేయకపోవటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు రోడ్డు మరమ్మత్తులకు పూనుకొని శుక్రవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు అయనకు అభినందనలు తెలియజేసారు.

# అసమర్ధత, అవినీతి వల్లే రాష్ట్రంలో అంధకారం

**యడ్లపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** జగన్ మోహన్ రెడ్డి అవినీతి, అసమర్ధత వల్లే రాష్ట్రం అంధకారం అయ్యిందని, సీఎం ప్రకటనలు నీటి మూటలేనని మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని సందెపూడి గ్రామంలో గురువారం రాత్రి గ్రామ సర్పంచ్ మద్దినీడి శివరామకృష్ణ మరియు గ్రామ నాయకులు అధ్వర్యంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో అయన ప్రసంగించారు. మండల అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. అధికార వైసీపీ ప్రజా వ్యతిరేక పాలన గురించి, టీడీపి శ్రేణులు ఇంటింటికి తిరిగి పెరిగిన ధరల కరపత్రాలు పంపిణీచేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రత్తిపాటి ప్రసంగిస్తూ వైకాపా పాలనలో దళితులపై దాడులు, వేదింపులు, అత్యాచారాలు ఎన్నో అడ్డూ అదుపు లేకుండా పోయిందని, నాడు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు భూముల ధరలు ఎంత ఉన్నాయో అవే భూముల ధరలు నేడు ఎంతున్నాయో అలోచించుకోవాలని, నాడు భూములు లక్ష రూపాయలు ఉంటే నేడు అవేభూముల ధరలు పాతికవేల రూపాయలు కూడా లేకపోవడం శోచనీయం అన్నారు. ఇవే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్, మధ్యం ఎరువుల ధరలు, నిత్యఅవసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయన్నారు. గ్రామానికి వస్తే కరెంటు తీసేస్తారని, చంద్రబాబు శ్రీకాకుళం వెళ్తే అక్కడ అయన్ని అడ్డగిస్తారని, లోకేష్‌ను ఎయిర్పోర్టులో అపేసారని, నిన్న అనంతపురంలో దళిత కానిస్టేబుల్ తనకు రావల్సిన బకాయిలపై పోరాటం చేస్తే అతన్ని విధుల నుంచి తొలగించారన్నారు. నియోజకవర్గంలో ఏపని కావాలన్నా



ఇక్కడ ఉన్న మంత్రికి కప్పం కట్టందే పనికాదని, అలాగే ఇతర రాష్ట్రాల నుంచి లారీలలో నాసిరకం మద్యం తీసుకువచ్చి కొన్ని కోట్ల రూపాయలు అక్రమంగా గడించారని, నియోజకవర్గంలో ఇసుక దొరకదని, ఒకవేళ ఇసుక కావాలన్నా కప్పం కట్టాలిస్సిందేనని, ఏపని జరగాలన్నా ముడుపులు సమర్పించుకోనిదే పనులు కావన్నారు. నేను తీసుకువచ్చిన బైపాస్ రోడ్డులో కూడా విచ్చలవిడి అవినీతి చేశారని, తెదెపా పార్టీ కష్టకాలంలో కూడా సందెపూడి గ్రామ సర్పంచిని గెలిపించుకోవడం హర్షనీయం. అందుకు కష్టపడిన గ్రామస్ధాయి నాయకులు అందర్నీ అభినందిస్తున్నానన్నారు. ఇదే స్పూర్తితో రాబోయే ఎన్నికల్లో కూడా పార్టీ ఘన విజయానికి కృషిచేయాలన్నారు. గతంలో రెండు వేల పించన్ ఇస్తే నేడు మూడువేల పించన్ అని చివరికి పెంచింది అయిదు వందలేనని, నాడు ఫీజు రియంబర్స్‌మెంట్ అని పార్టీ ఇస్తే దానిని రద్దుచేసి అమ్మఒడి అని పేరు మార్చి అ పథకంతో మీ ముందుకు వచ్చాడని, అమ్మఒడితో డబ్బులు ఇచ్చి మరో వైపు మద్యం ధరలు పెంచి నిరుపేదల దగ్గర నుంచి ఇచ్చిన డబ్బులన్నీ లాగేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీటీసీ పోలవతి, పల్లుగూర రత్తయ్య, మానం సాంబశివరావు, గణేశుని పెద్దబ్బాయి, రవిబాబు, శివరామ ప్రసాదు, సత్యనారాయణ, వి సాంబశివరావు, రత్తయ్య, కట్టా సాంబశివరావు, హనుమంతరావు, గుర్రం రాజు, ముప్పాల శ్రీనివాసరావు, రామరాజు, సాంబశివరావు, తదితర రాష్ట్ర, జిల్లా, మండల స్ధాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి పర్వదినం వేడుక

**గుంటూరు రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** గుంటూరు నగరంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి పర్వదినం వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుతున్నారు. గణనాధునికి చలువ పందిళ్లు ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు, అలంకారాలను ఏర్పాటు చేశారు. చల్లావారిపాలెం శ్రీపుట్టలమ్మ తల్లి ఆలయం వద్ద శ్రీపుట్టలమ్మ తల్లి సేవాసంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్వామి వారి విగ్రహాన్ని ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి తెప్పించారు. పూజా కార్యక్రమంలోవిగ్రహదాత శిరసాని శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు. ఆలయం పరిసరాలను రంగురంగు విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. లాలుపురంలో



జరిగిన వేడుకల్లో జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము పాల్గొన్నారు. తురకపాలెంలో జరిగిన పూజా కార్యక్రమంలో గుంటూరు రూరల్ మండల జడ్పీటీసీ సభ్యులు తుమ్మల సుబ్బారావు, సర్పంచ్ డబ్బూరి సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు. గోరంట్ల, జొన్నలగడ్డ, పొత్తూరు, నల్లపాడు, తురకపాలెం తదితర గ్రామాల్లో వేడుకలను వైభవంగా జరిపారు.



చుండూరు మండలం మోదుకూరు గ్రామంలో అళ్లవారి పాలంలో బ్రహ్మంగారి గుడి వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో 14వ వార్షికోత్సవం సందర్భంగా వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోజు పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో అశోక్, బాబీ , గోపాలకష్ణ రెడ్డి, సన్నత్, కిట్టు , అంజిరెడ్డి , సత్యనారాయణరెడ్డి, ప్రసాద్ . భువన్ , చరణ్, పవన్ కుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి

**మంగళగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి కార్యక్రమం నవులూరు ట్యాంక్ సెంటర్లో తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మునగాల మల్లేశ్వరరావు ఎండి ఇక్బాల్ పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణించి 13సంవత్సరాలు గడిచినను ప్రతి ఒక్కరి మదిలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. వైసీపి మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు,మైనార్టీ నాయకులు ఎండి ఇక్బాల్,మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు సంకే సునీత,మార్కెట్‌యార్డు చైర్మన్ మునగాల భాగ్యలక్ష్మీ మాజీ మండల అధ్యక్షులో తోట శ్రీనివాసరావు,మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ దొడ్డక శివపార్వతి,తోట సాంబశివరావు,చిన్ని రామారావు,కుంచాల కిషోర్,మాజీ శివాలయం ట్రస్టుబోర్డు సభ్యులు అన్నపురెడ్డి రామకృష్ణ రెడ్డిషఫీ,తెల్లమేకల వాసు,దొడ్డ కృష్ణ,తెల్లమేకల సాంబశివరావు,దేశబోయిన శ్రీనివాసరావు,రుద్ర నాగరాజు,ఉదరపు శేషగిరి,రుద్ర శ్రీనివాసరావు (టైగర్) చింకా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

